# తరంగిణి

## తెలుగు వెలుగు

దీపావళి సంచిక -2015



దీపావళి

శుభాకాంక్షలు

Accounting

Business Consulting

Payroll

Tax

**We work hard to provide you peace of mind.**

**Professional**
Accounting & Consulting LLC

Certified Public Accountants

Accounting | Income Tax | Business Consulting

**Satish Gangam, CPA, ACA**
6406 Thornberry Ct, #220A
Mason, OH 45040
satishcpa@pafohio.com
Tel: 513-587-4000
Fax: 513-672-9478

# దీపావళి శుభాకాంక్షలు!




ప్రచురణ : ద్వైసాంవత్సరిక పత్రిక
మూల్యము: అమూల్యము!

## TARANGiNi Committee Members:

*Prasad Koneru*

*Kishore Kalikiri*

*Deepthi Srinivas Pendyala*

*Mamatha Gudimalla*

*Varma Datla*

# ఈ సంచికలో…


- Program Schedule (దీపావళి కార్యక్రమ వివరాలు)
- కబుర్లు – జానపద చిత్రాలు
- సాహితి - *Exclusive Humorous Story by Sri Vanguri Chitten Raju-*
  *–"ఎవరి జాతక పిచ్చి వారిది…"*
- మన పండుగలు – వసంత పంచమి
- తరంగిణి తెలుగు పాఠశాల
- పిక్నిక్ సమయం– TARANGiNi Picnic Time
- స్మృతి– మహోన్నత మనీషి– డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం
- చిన్నారి లోకం -Kids Page
- రమణీయం…ఈ తరంగిణీయం -Photo Gallery
- బతుకమ్మ పండుగ
- సరదాకి– Just for Fun
- తరుణీ తరంగిణి – Editor's Articles
  - ఆలోచనలు పదిలమేనా?!
    *Our thoughts make us what we are…-Article*
  - కాస్తంత యోగాకి ఇదే సమయం- *Article*
- స్పోర్ట్స్… స్పోర్ట్స్… Sports Pages
- విజేతల వివరాలు Winners Page
- Just In- Partnership with MCC Proposal
- **SPONSORS TIME**

# EDITORIAL

# సంపాదకీయం

*కదలిక చైతన్యాన్నిస్తుంది. చైతన్యం స్తబ్దతని తొలగించి చక్కటి ఉత్సాహాన్ని తెస్తుంది. ఉత్సాహంతో కూడిన మార్పు... ఎన్నో సంతోషాలని మోసుకువస్తుంది. నిజం...కదలిక లేకుంటే స్తబ్దుగా మారుతుంది జీవితం!*

**చిక్కటి చలిని లెక్కచేయకుండా... శీతాకాలంలోని 'స్తబ్దతని' పక్కకి తోసి, ఉత్సాహంగా కదిలి, కొన్ని వారాల పాటు ప్రాక్టీస్ చేసి... చేయించి… ఎన్నో చక్కటి... ముచ్చట కలిగించే చూడముచ్చటయిన సాంస్కృతిక కార్యక్రమాలను ఈ రోజున ప్రదర్శించబోతున్న చిన్నారులకీ, పెద్దలకీ... తరంగిణి సభ్యులందరికీ... ఎన్నో అభినందనలు!**

**250 కి పైచిలుకు పార్టిసిపెంట్స్ తో కొన్ని వారాలుగా ఈ వేడుకలలో ప్రదర్శించేందుకు కార్యక్రమాలని వినూత్నంగా, ఆకర్షణీయంగా రూపొందించేందుకు ఆయా కో-ఆర్డినేటర్స్, కొరియోగ్రాఫర్స్ మరియు చిన్నారుల పేరెంట్స్ పడే తపన, కేటాయించే సమయం, సహకరించే తీరూ... నిరుపమానమయినవి! ఆ చైతన్యమే ఈ వేడుకలు ఇంత ఘనంగా జరిగేందుకు కారణం అవుతున్నాయి! అందుకు మరెన్నో ధన్యవాదాలు!**

**ప్రతీ యేటా పెరుగుతూ వస్తున్న కార్యక్రమాల సంఖ్య, పార్టిసిపెంట్స్ సంఖ్య తరంగిణి వేడుక పట్ల పెరుగుతున్న ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇది సిన్సినాటీయుల్లో కళల పట్ల పెరుగుతున్న మక్కువని సూచిస్తుంది. తరంగిణి చేపట్టే కార్యక్రమాల పట్ల తరగని అభిమానంతో ఎన్నో రకాలుగా సహకారమందిస్తున్న స్పాన్సర్లకు, వలంటీర్లకు, ప్రేక్షకులకు, శ్రేయోభిలాషులకూ ధన్యవాద సహితంగా...దీపావళి శుభాకాంక్షలు!**

**ఈ తెలుగువెలుగు సంచికపై మీ అమూల్యమయిన అభిప్రాయాలనీ, ప్రచురణార్థం రచనలనీ info@tarangini.org కి పంపవచ్చు!**

**సంపాదకురాలు: దీప్తి శ్రీనివాస్ పెండ్యాల**

**సలహాలు&సహాయకులు - తరంగిణి కార్యవర్గ సభ్యులు**


**Editor- In-Chief: Deepthi Srinivas Pendyala**

**Suggestions & Support: TARANGiNi Committee Members**

**Contact: info@tarangini.org**

**www.tarangini.org**

# Deepavali Event-2015

# Program Schedule

**Welcome Address** — Deepthi Srinivas Pendyala

**Slokas by Bala Vihar group**
**Kavita Kavoori**

- Abhinav Chaladi
- Anvitha Chaladi
- Preetham Reddy Reguri
- Sai Srautharsh N Ch
- Sri Sai Charan Kommoju
- Vaishnavi Gadhamsetti
- Vinisha Gode

**Little Rock Stars**
**Renuka Tata**
**Sirisha Kothapalli**

- Ashish Varma Kothapalli
- Hareesh Dayaker Venkatapuram
- Lasya Krovvidi
- Layla Krovvidi
- Maitri Bhavsar
- Nishanth Yarabati
- Riaan Venkat Tata
- Sriakshara Chinnawar

**Simbale Simbale**
**Natyasala/**
**Sailaja Kommoju & Geetha Chaladi**

- Akhil Kakumanu
- Atharv Gavini
- Dhruv Bearelly
- Laasya Kakumanu
- Siddhant Sirigam
- Varsha Mohan
- Vibha Gogineni
- Vidur Gogineni

**Baby Doll**
**Gayatri Irigireddy/**
**Tejal Patel**
**West Chester Dance Academy**

- Aarohi Patel
- Addison Kakani
- Dulce Dominduez
- Misha Patel
- Rahi Patel
- Sanvi Patel
- Zara Gandhi

**Ramadandu**
**Vamsi Chiitajallu**

- Sai Upendram
- Sathvik Nallapaty
- Shrihan Narsimha Maadaadi
- Snigdha Goteti
- Sri Saanvi Adapa
- Vibha Gudla

## Dancing Dolls

**Geetha Chaladi**

- Anvitha Chaladi
- Chilukuri Nethra
- Guna Pracheth DK
- Likith Kandula
- Sadeepya Nandigana
- Satvika Nekkanti
- Shravya Dhayapule
- Suhas Bodepudi
- Varsh Guntuboyina
- Vishal Ambatipudi

## Little Stars

**All Parents/ Hema Prabhakar**

- Karthik Prabhakar
- Keerthana Pulapaka
- Nithya Pulipaka
- Rohan Dumpala
- Sarang Srikanth
- Srisha Koduru

## Dancing Angels

**Mehar Sailaja Kommoju**

- Abhirami Nandiraju
- Akanksha Jamdade
- Akshara Palanati
- Akshaya Deepthi Giduthuri
- Samhita Kannajosyula
- Shastra Arra
- Shloka Narra
- Vaishnavi Gadhamsetti
- Vaishnavi Kavali
- Vinisha Gode

## Deepavali Chichubudlu

**Ratna Reddy/ Bhuvana Yalavarthy & Padmaja Kandisetty**

- Charith Manas Paleti
- Dhriti Kandisetty
- Kushal Varma Mahali
- Ronith Reddy
- Sourish Kandisetty
- Tarun Reddy

## Rama Katha

**Vandana Sarath**

- Bhavani Shankar
- Hansika Vadakapurapu
- Nilessh Tamilselvan
- Reesa Reddy
- Shrivya Muttavarapu
- Vandana Sarath
- Vibhav Vadakapurapu
- Yashas Surya Maka

## Chingari Kokilalu

**Natyasala/ Soumya Vytla**

- Ananya Desai
- Ananya Kakumanu
- Harini Basava
- Joshita Kanamarlapudi
- Nityasri Vangala
- Riya Allamaneni
- Saanvi Reddy
- Vanmayi Podili

## Chinnari Gopikalu

**Natyasala/ Alekhya Mannava**

- Anandhitha Arasu
- Mahathi Shraddha Panyala
- Medhini Shriya Panyala
- Navya Duggisani
- Saanvi Maadaadi
- Sreya Reddy
- Tiara Yaskhi
- Vishista Laxmi Vulpala

## Mega Sparklers

**Geetha Chaladi**

- Abhinav Chaladi
- Preetham Reddy Reguri
- Ritvik Reddy Manthu
- Sai Srautharsh N Ch
- Shishir Tumukuntala
- Sri Sai Charan Kommoju
- Yajat Ramoju

## Mooshika Vahana

**Sowmya Kommuru/ Vamsi Chittajallu**

- Ananya Polaki
- Geethika Chemarthi
- Harshita Ganga
- Netra Likki
- Prisha Echuri
- Suyasha Kommuru

## Hum Hai Hindustani

**Natyasala/ Sailaja Kommoju & Geetha Chaladi**

- Akhilesh Ponna
- Parikshith Kopparti
- Prabhat Majji
- Sahan Naga
- Samarth Kasaraneni
- Sanjay Cherukuri
- Sricharan Bala
- Suvan Guduru
- Vyshanth Katamneni

## Bollywood Medley

**Ramya Ashok**

- Aashi Nahata
- Anika Alluru
- Anushka Doshi
- Arjun Kartikeyan
- Rishi Krishnan
- Swarna Vishwanathan
- Varun Ashok
- Vishnu Kartikeyan

## Devotional Dance on Lord Krishna

**Padmaja Tata/ Rama Devi Kalavakolanu & Rathi Senthil**

- Shrilekha Kalavakolanu
- Tanisha Senthil
- Veena Ganti
- Vindhya Ganti

## Mason Mega Dancers

**Naga Rajani Konda & Neelima Ramineni/ Bhuvaneswari Yalavarthi**

- Avaneesh Konda
- Chinmay Machavaram
- Dhanush Bearelly
- Nidhi Ramineni
- Sritanvi Devineni

## Ghani Bawri & London Thumakda

**Gayatri Irigireddy/ Tejal Patel West Chester Dance Academy**

- Annika Patel
- Darshi Ambani
- Diya Patel
- Feona Matthew
- Harshita Nune
- Hinal Patel
- Krupa Dihora
- Mahi Patel
- Opal Shah
- Riddhi Patel
- Riya Irigireddy
- Riya Patel
- Shalini Patel
- Sonal Marla
- Tanya Marla

## Dheem Tarana Dheem

Swathi Chintapalli/ Padma Chebrolu

- Shruti Pulipaka
- Sahana Srikanth
- Maanasa Yarlagadda
- Vaishali Gupta
- Snigdha Potluri
- Srimayi Potluri
- Hritika Kotian
- Prisha Jaitly

## Rhythm of Folk

**Natyasala/ Soumya Vytla**

- Dhruv Sadhu
- Neethi Gunda
- Neha Nadimetla
- Nethra Gunda
- Nimisha Ambati
- Parthav Gavini
- Rithin Karra
- Shravya Kundety

## Bollywood Rockstars

**Swapna Vulpala/ Sudha Palanati**

- Akarsh Palanati
- Rohan Kavali
- Taman Krish Yaskhi
- Vasudevan P R
- Vihaan Vulpala

## SriRanga Ranga Nathuni

**Sarada Katta/ Phane Jayanthi Sen**

- Basava Manasi Kanna
- Kavya Kudalkar
- Rashmika Mishra
- Tanisha Senthil
- Vinaya Sivakumar

## India Waale

**Swarna Vojjala/ Sharanya Vojjala**

- Kushal Varma Kothapalli
- Nikil Prabhakar
- Rinav Tata
- Saketh Nallapaty
- Sathvik Vojjala
- Tanush Duggisani

**Rhythm - Game of Thrones fusion dance**
Natyasala/Rukmani Vijaykumar

- Aahana Katneni
- Amuktha Boyinepally
- Manasvi Guduru
- Neha Gunda
- Nithya Duddella
- Sonali Dasari

**Dancing Divas**

**Ratna Reddy**

- Anjali Vadlamani
- Anusha Vadlamani
- Nishita Tonangi
- Reva Reddy
- Shruthi Datla
- Spandana Grandhi

**Ammo Driving... Baboi**

**Kavita Kavoori**

- Geetha Devi Chaladi
- Kavita Kavoori
- Leela Rani Gode
- Mehar Sailaja Kommoju
- Sandhyarani Reguri
- Sudha Batlanki

**Saagara Sangamam**
**Natyasala/**
**Ashwin Kumar [New Jersey]**

- Mamatha Gudimalla
- Shailaja Akunuru

**Boys are Boys**

**Natyasala/**
**Sharanya Vojjala**

- Abhiram Podili
- Hitesh Burada
- Pranav Reddy Purma
- Rajeev Kunaparaju
- Sai Teja Kundety
- Supreeth Koppula

**Barso Re Megha**
**Swarna Vinod/**
**Kavya Vinod, Sowmya Yaddanapudi**
**Tani Madichetty**

- Kavya Vinod
- Sowmya Yaddanapudi
- Tani Madichetty

**Dance Unites All**
**Natyasala/**
**Sanjana Datla**

- Aishwarya Ponna
- Namrata Bala
- Nandini Likki
- Neha Patil
- Raina Chada
- Sanjana Reddy
- Sreya Komatineni

**Tollywood Kathalu -BahuBalulu**

**Keshav Vedati**

- Chandra Madichetty
- Kanthi Adapa
- Keshav Vedati
- Naga Raju Podili
- Rajashekar Raju Upendram
- Ram Nandra
- Seetharam Boyinepally
- Sunil Ramineni

**Gollamallamma Kodallu**

**Vamsi Chittajallu**

- Harini Madugula
- Padmaja Kandisetty
- Pallavi Sher
- Rajani Konda
- Saritha Voddi
- Shailaja Akunuru
- Srikavya Adapa
- Swathi Seethakagari
- Vamsi Chittajallu
- Vijaya Reddy

**60's to 90's Desi Dance Masti**

**Anupama Vadla/**

**Mamatha Gudimalla**

- Akhila Perala
- Anupama Vadla
- Mehar Sailaja Kommoju
- Samanvitha Samavedam
- Swapna Sambaraj

**Bala Gopala**

**Tarangini Rockers/**
**Mamatha Gudimalla**

- Shagun Hempal
- Latha Hempal
- Madhavi Abbu
- Mamatha Gudimalla
- Mohana Kollu
- Nandhini Thirunavukarasu
- Nagalaxmi Kotra
- Sangeetha Gunda
- Usha Polaki
- Vasavi Boyinepally

**Thunderbirds**
**Natyasala/**
**Rukmani Vijaykumar**

- Rukmani Vijaykumar
- Sanjana Datla
- Soumya Vytla

**Don't Miss MUSIC SHOW AFTER Delicious DINNER!**

**Sensational Music Show-"*SWARA TARANGiNi*"**

***By: Sandeep Kurapati & Co-***

- ***Hiranya Atreyapurapu***
- ***Sailaja Kommoju***
- ***Sharanya Vojjala***
- ***Sowmya Vaitla***
- ***Shriya Pendyala***

**Thanks to all the Coordinators, Choreographers, Participants and Parents for your Efforts in Making Wonderful Programs! Without Your Wondrous Efforts, This Event Couldn't have been possible! Thank you So Much !!**

**Keep Rocking!!**

కబుర్లు!

## జానపద చిత్రాల్లో ఎన్నెన్ని విచిత్రాలో!



జానపదమంటే?! What are these Folklore stories? మీరంతా బాహుబలి మూవీ చూసే ఉంటారు కదా... ఈ మూవీ ఒక్కసారిగా అందరినీ మర్చిపోయిన జానపదాల వైపు అంటే గతం లోకి తొంగి చూసేలా చేసింది.



ఒక్కసారి... మన ఈ "తెలుగు వెలుగు"లో కూడా మనం దాదాపుగా మరపుల్లోకి నెట్టిన స్మృతులని సమీక్షించుకుందాము! నిజమే! ఈ మధ్య పిల్లలకిష్టమైనవే చూస్తూ... మన గతసినిమాలన్నిటినీ మర్చిపోతున్నాము.మంత్రాలు, మాయలంటే హ్యారీ పాటర్ వరకే ఆగిపోయి వెనక్కి వెళ్ళలేకపోతున్నాము! సాహసవంతుడయిన హీరో అంటే సంచుల కొద్దీ పంచులు విసిరి, ఒకే దెబ్బతో నలుగురిని గాల్లోకి లేపి, జస్ట్ ఒక్క చిటికెతో 10 సుమోలు బ్లాస్ట్ చేసే రీసెంట్ హీరోస్ గుర్తొస్తున్నారు. ఇక, ఆ మధ్య కొన్నాళ్ళు హీరో ఎంత బ్యాడ్ అయితే అంత గ్రేట్ అని చూపించేయటం మొదలుపెట్టాక కాస్త భయమేసింది..."ఏ వైపు ప్రయాణిస్తున్నాము...ఏ విలువలు ముందు తరాలకు అందిస్తున్నాము..? రాముడి అవతారంలో సాక్షాత్ భగవంతుడే వచ్చి ఒక హీరో ఎలా ఉండాలో చెప్పి ఒక ఎక్స్ పెక్టేషన్ సెట్ చేశారా! అంతెందుకు నిన్న, మొన్న తరాల వరకూ...ఎవరో ఒకరి బాగు కోసం కష్టపడేవాళ్ళనే హీరోలుగా ప్రొజెక్ట్ చేశారా?! మరి ఇదేంటి? కొందరు ఓ ఇడియట్ ని హీరోగా ఎలివేట్ చేస్తున్నారు? అని కొండొకచో నాలాంటి ఛాందస వాదులు తెగ బాధపడిపోయారు. మళ్ళీ తిరిగి సరయిన దారిలో పడి...విలువలనీ, అత్త అనీ, దత్తతనీ,... కుటుంబం కోసమో, ఊరికోసమో కష్టపడే హీరోస్ ఇలా కొంచెం సామాజిక ప్రయోజనమున్న సినిమాలు కనబడుతూంటే...చాలా హాయిగా, రిలీఫ్ గా ఉంది. 'హమ్మయ్య, ఫర్లేదు, సినిమాల గురించి కూడా మాట్లాడుకోవచ్చు!' అనిపించే రిలీఫ్ అన్నమాట!

సినిమా అనేది చాలా శక్తివంతమయిన మీడియా. మన సంస్కృతిని, సంస్కారాన్ని ముందు తరాలకు తెలుపుతాయి. ఒక తరం ఆలోచనలు ఎలా ఉండేవి, వారి పద్ధతులు ఎలా ఉండేవి మొదలుకుని వారి వేషధారణ, ఆ టైంలో ఉన్న జెనరేషన్ కి సంబంధించిన విలువలు, సంఘర్షణలు, ఈతిబాధలూ... ఇలాంటివన్నిటినీ శబ్దరూపంగా, దృశ్యరూపంగా వినోదం అందిస్తూనే ఆ జెనెరేషన్ ని కూడా నెమ్మదిగా రికార్డ్ చేసే మెమొరీ రికార్డర్స్ ఈ సోషల్ మూవీస్.



ఇక జానపదాల విషయానికి వస్తే దాదాపు Fiction మూవీస్ దగ్గరగా ఉండేవే ఈ Folklore మూవీస్. జానపదాలంటే, చిన్ని చిన్ని విలేజెస్ లో, ట్రైబ్స్ లో లేదా రాజ్యాల్లో జరిగే కథలకి పరిధులు లేని ఊహాశక్తి ని (ఫిక్షన్) జోడించి కేవలం వినోదం కోసమే తీసే మూవీస్. ఇవి భలే సరదాగా ఉండేవి. చిన్నప్పుడు తాతయ్యలు చెప్పే సరదా సరదా కథలని... ఇలా దృశ్యరూపంలో

చూడటం భలే బావుండేది! ఈ జానపదాలు కేవలం ఊహాజనితమయినందువల్ల... లాజిక్ కి లోబడి ఉండాలన్న రూల్ కూడా ఉండదు కనుక... రచయిత, దర్శకుల ఊహాలోకమంతా సినిమాలో పరుచుకుని ఉంటుంది.

మనమిప్పుడు పిల్లలతో చూసే డిస్నీ ప్రిన్సెస్ మూవీస్, ఇంకా చెప్పాలంటే హ్యారీ పాటర్ మూవీ సిరీస్ లాగే మన తెలుగు ఫోక్ స్టోరీస్ తో కూడా ఎన్నో హిట్ మూవీస్ వచ్చాయి!



వాటిల్లో సాహసవంతుడయిన హీరో/హీరోయిన్, హాస్యం పంచే విట్టీ ఫ్రెండ్, కడవల కొద్దీ కన్నీరు కార్చేసే ఎమోషనల్ పీపుల్, కోపమొచ్చిందంటే పిల్లి లాగో, కుక్కలాగో మారిపొమ్మని శాపం పెట్టేసే డేంజరస్ మాంత్రికురాలు(Witch), ఇక రాకుమారినో/రాకుమారుడినో బలి ఇవ్వాలనుకునే... స్కేరీ విలన్ మాంత్రికుడు, రాజ్యం చేజిక్కించుకుందామని చూసే ఒక నయవంచక సైన్యాధ్యక్షుడు/ లేదా మంత్రి... కట్టప్ప టైపులో విధేయుడయిన మంత్రి... మ్యాజిక్ చేయటం తెలిసిన డ్రాగన్స్ లాంటి మాట్లాడే జంతువులు, రాయబారాలు మోసే చిలుకలూ, పావురాలు, మైనాల్లాంటి పక్షులు....అమ్మో...ఇలా చాలా, చాలా క్యారెక్టర్స్ ఉంటాయి. చాలా చాలా





అడ్డంకులు(Obstacles) ని దాటి, చివరికి హీరో/హీరోయిన్ ఎలా గెలిచారు అనే కథనం చూపే విధానంలో ....ఫిక్షన్ ఎక్కువ ఉంటుంది కనుక... ఎన్నెన్ని టెక్నిక్స్ వాడేవారనీ?!

రకరకాల అడ్వెంచర్స్, ఎన్నెన్నో మలుపులూ...అవేనండీ...ట్విస్టులు, ఇంకా చాలా అడ్డంకులు, ఇవన్నీ చాలక మ్యాజిక్స్, మిరాకిల్స్....విట్టీ హీరో ఫ్రెండ్ చేసే వెరీ ఫన్నీ యాక్టివిటీస్... మధ్యలో ఏ గంధర్వులో (ఏంజెల్స్) శాపం పొంది మనుషులు అయిపోవటం, వాళ్ళు మళ్ళీ హెవెన్స్ కి వెళ్ళటానికి, మన హీరో హెల్ప్ చేయటం...వాళ్ళు హ్యాపీ అయిపోయి మన హీరో కి కొన్ని వింత వింత వస్తువులివ్వటం( ఎగిరే గుర్రం కావచ్చు, ఎక్కడికయినా తీసుకెళ్ళే చాప కావచ్చు, అక్షయ పాత్ర కావచ్చు, రక్షించే హారం కావచ్చు). వీటి సహాయంతో హీరో ఇక గెలిచేస్తాడనుకునేలోపు మళ్ళీ విలన్ మాంత్రికుడు ఇష్టమయిన





రూపం ధరించటమో ఇంకేదోలా మరో ట్విస్టు పెట్టి హీరో కి మరిన్ని అడ్డంకులు పెట్టటమూ...అసలు స్క్రిప్ట్ ఎంత పగడ్బందీగా ఉండేదనీ?! హీరో గెలవటాన్ని గొప్పగా చూపించాలంటే, మరి అంత కంటే బలవంతుడయిన విలన్ ని చూపించాలి కదా! విలన్ ని వీలయితే సినిమాలోకి మనమే దూకి మరీ నాలుగు తన్నాలి అనిపించేంత కోపం



రావాలి కదా? అంత బ్యాడ్ గా ఎలివేట్ చేసి, అప్పుడు... మంచివాడయిన హీరో ఈ బ్యాడువాడిమీద గెలవటంతో ముగించేవారు.

ఇలా చాలా చాలా థ్రిల్లింగ్ సీన్స్ ఉంటాయి ఈ జానపదాల్లో. మన తెలుగులో మనం కూడా పుట్టక ముందు...ఇలాంటి ఎన్నో మూవీస్ వచ్చాయి. విఠలాచార్య మూవీస్ లో ఎన్నెన్ని చిత్రాలుండేవనీ?! NTR, ANR, కాంతారావు, కృష్ణ లాంటి హీరోలు నటించిన అప్పటి తరం మూవీస్ లో ఇంటరెస్టింగ్ స్టోరీస్ ఎన్ని ఉండేవీ! అంతెందుకు...మన చిన్నప్పుడు చూసిన భైరవ ద్వీపం ఇప్పుడు చూసి చూడండి.అదే కథను కనుక ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ మరియు గ్రాఫిక్స్ తో మీరే ఊహించుకుని చూడండి. ఏ టెక్నాలజీ లేని టైం లో కూడా మన తెలుగు డైరెక్టర్స్...ఎన్నెన్ని వింతలు తెరపై చూపించారో తలచుకుంటేనే ఆశ్చర్యం వేయట్లేదూ?! ఎన్ని మాయలు చేసినా, ఎన్ని వింతలు చూపినా మంచి, చెడు కి మధ్య జరిగే సంఘర్షణలో మంచిదే అంతిమ విజయమన్న మూల సూత్రాన్ని వదిలే వారు కారు. ఆ రకంగా మంచిని నెమ్మదిగా సమాజంలోకి ఇంజెక్ట్ చేసేవారు. మంచివాడయిన హీరోతో/ హీరోయిన్ తో సామాన్య జనానీకం తమని తాము కనెక్ట్ చేసుకునేలా వారిని ఇన్వాల్వ్ చేయటం... తద్వారా మంచి కి సమాజంలో స్థానమివ్వటం... ఇదంతా అలాంటి విలువలున్న సినీ జీవులు సమాజానికి చేసిన ఉపకారమే. వారందరికీ వందనాలు! అంతేకాక, మనకి తెలియని వింతలన్నీ మన చిన్నప్పుడు మనకి పరిచయం చేసిన సినిమాలకు, చందమామ కథల్లో, టింకిల్, బాలమిత్ర వంటి కామిక్స్ బుక్కుల్లో చదివి ఊహించుకున్న రెక్కల గుర్రాలనీ, ఎగిరే తివాచీలనీ దృశ్యబద్ధం చేసి ఊహా లోకాన్ని కళ్ళముందు సృష్టించిన ఎందరో మహానుభావుల క్రియేటివిటీకి, ఇమాజినేషన్ పవర్ కీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పి తీరాల్సిందే!







ఇలా తన బాహుబలి-మొదటి సగం మూవీ తో మనకిలా ఆపాత జానపదాలని గుర్తుచేసి, గతంలోకి మనల్ని పంపించిన రాజమౌళి గారికి, రకరకాలుగా రివ్యూల ద్వారా పాత చిత్రాలను గుర్తు తెచ్చిన క్రిటిక్స్ కీ మరిన్ని ధన్యవాదాలు! -***By Deepthi Pendyala***

*-deepthinivas@gmail.com*

*********



***<u>వంగూరి చిట్టెన్ రాజు గారు-</u> సాహితీ స్పృహ ఉన్న ఏ అమెరికా వాసికయినా పరిచయం అక్కర్లేని పేరు!***
***వారు చేసిన అసమానమయిన సాహితీ సేవ గురించి తెలీని తెలుగువారు అరుదు అంటే అతిశయోక్తి కాదు.***
***వంగూరి ఫౌండేషన్ ద్వారా స్వదేశ, విదేశాల్లోని రచయితలను ప్రోత్సహిస్తూ అజరామరమయిన, అజంతమయిన మన తెలుగు భాషని ప్రవాసంలోని తెలుగు కుటుంబాలలో అంతర్వాహినిలా మార్చే అప్రతిహత ప్రయత్నాలు గత 20 సంవత్సరాలుగా చేస్తున్న ఈ సాహితీ మూర్తి, స్వతహాగా ఒక మంచి రచయిత కూడా!***

***తన అమూల్యమయిన రచనని మన తరంగిణి తెలుగు-వెలుగు కి కానుకగా ఇచ్చిన వారి సౌహార్ద్రతకి తరంగిణి తరఫున ధన్యవాదాలు!***

***ఆలసించక... ఈ జాతకాల ప్రహసనం గూర్చి చమత్కారంగా వర్ణించిన "ఎవరి జాతక పిచ్చి వారిది" కథ చదివి హాయిగా హాస్యరసాన్ని ఆస్వాదించండి! అలతి అలతి పదాలతో అంతులేని వినోదాన్ని అందించే వంగూరి వారి తీరుని చదివి నవ్వులవాన లో తడవండి మరి!***

## ఎవరి "జాతక పిచ్చి" వారిది...

***---వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సాస్***

అప్పుడెప్పుడో నేను పుట్టినప్పుడు మా తాత గారు వెనువెంటనే రాజమండ్రీలో ఉండే సోమయాజులు గారు అనే ఒకానొక పేరున్న జ్యోతిష్కుడి గారి చేత నా జాతకం వ్రాయించారు. అప్పుడేమయిందో నాకు



తెలియదు కానీ ఆయన నా పుట్టిన తేదీ ఫలానా హిట్లర్ ఆత్మహత్య చేసుకున్న సుదినం అనీ, పుట్టిన సమయం "సూర్యాస్తమయాది ఆరు గంటల శుభ ఘడియలు" అని వ్రాసి, ఎందుకో దాన్ని కొట్టేసి "సూర్యోదయాది ఆరు గంటల 'భశుం' విఘడియలు" అని వ్రాసి, చక్రం వేసి జాతక ఫలాలు వ్రాసి మా తాత గారికి పంపించారు. అప్పుడు మా తాత గారికి అనుమానం వచ్చి ఈ నలుసు వెధవ జీవితం ఎలా ఉంటుందో స్పష్టంగా చెప్పండి అని యాజులు గారిని నిలదీశారుట. "మీ మనవడు కోటీశ్వరుడైనా అవుతాడు. లేదా జైలుకైనా వెళ్తాడు" అని ఆయన నన్ను త్రిశంకు స్వర్గ జాతకుడిగా అభివర్ణించి, మా తాత గారు క్లారిఫికేషన్స్ అడిగే లోపుగా ఎందుకైనా మంచిదని ఆ సోమయాజులు గారు స్వర్గస్తులయ్యారుట. ఇంతకీ "నేను సూర్యోదయం తరవాత పుట్టానా, లేక సూర్యాస్తమయం తరువాత సాయంత్రం పుట్టానా" అని నేను దిక్కు తోచనప్పుడల్లా వాపోతుంటే "ఏ రాయి అయితేనేం పళ్ళు రాలగోట్టుకోడానికీ .." అనే సామెత మా క్వీన్ విక్టోరియా గుర్తు చేసుకుంటూ ఉంటుంది. పైగా ఈ ప్రసక్తి వచ్చినప్పుడల్లా "అవును మరి నువ్వు ఉన్నది త్రిశంకు స్వర్గమే కదా, జైల్లో ఉన్న వాళ్ళు కూడా కోట్లు వేసేసుకుని, టై కట్టేసుకుని కోటీశ్వరుల్లాగా చెలామణీ అయిపోయే అమెరికాలో ఉన్నా సాహిత్యం కోతలూ, కూతలూ తప్ప కోట్లూ లేవు, చట్టుబండలూ లేవు. ఏం చేస్తాం. ఎవరికీ ఎంత ప్రాప్తం ఉంటే అంతే...!" అని కూడా నిట్టూరుస్తూ ఉంటుంది మా క్వీన్ విక్టోరియా.

నేను పుట్టగానే జాతకా రీత్యా అలా త్రిశంకు స్వర్గంలో పడ్డాను కాబట్టి నాకు ఎప్పుడూ జాతకాల మీద అంత నమ్మకం లేదు. కానీ హైస్కూల్ రోజుల్లో చంటి గాడు అనే ఒక ఫ్రెండు ఉండే వాడు. వాడు ఒక రోజు జాతకాల మీదా, హస్త సాముద్రికం మీదా అర డజను పుస్తకాలు పట్టు కొచ్చి "వీటిల్లో ఏది బెటర్ గురూ?" అని అడిగాడు. ఇంత చిన్న వయస్సులో నీకు ఇంత సీరియస్ సబ్జెక్ట్స్ ఎందుకురా? అని నేను అడగగానే "పిచ్చి వెధవా...సబ్జెక్ట్స్ మీద కాదోయ్ మన ఇంట్రస్టూ...ఏ సబ్జెక్ట్ అయితే అమ్మాయిలు మన కేసి

కళ్ళార్పకుండా చూస్తారూ అనేదే పాయింట్ “ అని వాడు అసలు విషయం బైట పెట్టాడు. అప్పుడు నేను అన్ని జాతక శాస్త్రాలు కూలంకషంగా పరిశీలించి అన్నింటి లోకీ హస్త సాముద్రికం బెస్ట్ రా అని సలహా ఇచ్చి, ఇద్దరం ఆ శాస్త్రం తాలూకు తెలుగు, ఇంగ్లీషూ పుస్తకాలు చదివేసి, ప్రాక్టీసు మొదలుపెట్టాం. ఒక ఏడాది తిరిగాక లెక్కలు వేసుకుంటే ఆ వెధవ మనసారా గంట పైగా పట్టుకుని, సున్నితంగా చేతులు రుద్దుతూ అవాకులు, చెవాకులూ వాగిన జాతకాల తాలూకు అమ్మాయిలు వంద మంది ఉంటే, నా లిస్టులో అర డజను కూడా లేవు. నేను వెనువెంటనే హస్త సాముద్రికం కూడా నా జాతకానికి సరిపోదు అని తెలుసుకుని ఆ పుస్తకాలు నీకిచ్చేస్తాను తీసుకోరా అని టి గాడికి ఇచ్చెయ్యబోతే వాడు వెధవ నవ్వు నవ్వి “ఇక నాకు ఈ చచ్చు పుస్తకాలు ఎందుకురా. అమ్మాయిల చేతులు తనివి దీరా ముట్టుకునే పని బాగానే జరుగుతోందిగా” అని నవ్వేసి “సాయంత్రం పార్కులో ఎపాయింట్మెంట్ ఉంది. అక్కడికి వచ్చావో చంపేస్తాను. నువ్వు మరో దారి వెదుక్కో” అని విజయ గర్వంతో నిష్క్రమించాడు.

కతిపయ సంవత్సరముల తరువాత నేను ఈ మ్లేచ్ఛ దేశానికి వచ్చే అవకాశం వచ్చింది. అమెరికా విమానం ఎక్కేలోపుగా ఒక సారి మా అమ్మనీ, నాన్న గారినీ చూద్దామని బొంబాయి నుంచి కాకినాడ వెళ్ళాను. ఆ మర్నాడే మా బంధువులలో “అమ్మిరాజు” అనే ఒకాయన మా ఇంటికి వచ్చారు. ఆయన జాతకాలు బాగా చెప్తాడుట. ఆయనకి “ఏదో కుర్ర వెధవ” అని తప్ప నా గురించి ఏమీ తెలియదు. ఆయన రాగానే మా నాన్న గారు “ఏమండీ, వీడు మా నాలుగో వాడు. కాస్త జాతకం చూసి చెప్పండి” అని అప్పుడెప్పుడో సోమయాజులు గారు వేసిన జాతక చక్రం ఇచ్చారు. “ఓ దానికేముందీ?” అని అమ్మిరాజు గారు నా “సూర్యోదయాది” వగైరా విషయాలు చూసి నేను కోటీశ్వరుడినా, జైలుకి వెళ్లే వాడినా, లేక రెండూనా” అనే విషయం తేల్చుకోలేక, ఎదురుగా కూచున్న దివ్య మంగళ స్వరూపుడైన నన్ను వదిలేసి ఎప్పుడో చచ్చిపోయిన హిట్లర్ గురించి తన అభిప్రాయాలు చెప్పడం మొదలు పెట్టాడు. మా నాన్న గారు ఆయనని తీవ్రంగా వారించి



“హిట్లర్ గురించి ఎందుకు కానీ, మా నాలుగో అంట్ల వెధవ గురించి చెప్పండి” అనగానే అమ్మిరాజు గారు “ఈ కుర్రాడి చక్రంలో కొన్ని మిస్సింగ్ గ్రహాలూ, మరికొన్ని ఉండకూడని గ్రహాలూ స్వైర విహారం చేస్తున్నాయి. ఎంతో టైం పెట్టి పరిశీలన చేస్తే కానీ ఇది ఇలా హర్రీ, బుర్రీ గా తేలే యవ్వారం కాదు” అని రావు గోపాల రావు టైపు లో వక్కాణించారు. కానీ వచ్చిన అవకాశాన్ని వదులుకో లేక “కుర్రాడి చెయ్యి చూసి జాతకం చెప్పగలను” అని “తప్పులో కాలేశారు”. అరవై ఏళ్ళున్న అమ్మిరాజు గారు చంటి గాడి టైపులో నా అర చెయ్యి పట్టుకుని నిమురుతూ శునకానందం పొందడానికి నేనేం అందమైన ఐశ్వర్యా రాయి కాదు కాబట్టి ఈయన నిజమైన హస్త సాముద్రికుడేనేమో అనుకుని నేను ఎంతో కుతూహలంగా, ఠపీమని నా ఎడం చెయ్యి ముందుకు చాపాను. ఆయన “అది కాదు, కుడి చెయ్యి” అని కసురుకున్నారు. “పరవా లేదు ఈయనకి శాస్త్రం తెలుసు. ఐశ్వర్యా రాయికి వామ హస్తమూ, ఏ బచ్చన్ కైనా కుడి చెయ్యీ చూడాలని శాస్త్రం ఘోషించడం నేను కూడా విన్నాను కదా!” అనుకుని నా కుడి అర చెయ్యి అమ్మిరాజు గారికి చూపించాను. అక్కడ ఉన్న మా అమ్మా, నాన్న గారూ, అన్నయ్యలూ, అక్కా, చెల్లెళ్ళూ, నేను అమెరికా వెళ్లే ముందు నా మొహం ఎలా వెలుగుతోందో అని చూద్దామని వచ్చిన మిత్ర బృందమూ అమ్మిరాజు గారు నా చేతిలో పరీక్షిస్తూ ఉండగా, ఆయన ఏం చెప్తాడో అని చెవులు రిక్క పొడుచుకుని చూస్తున్నారు.



నా చేతిలో రేఖలు చూసి అమ్మిరాజు గారు ఆకాశం కేసి చూశారు. పరవా లేదు. తల...సారీ బట్ట తల గోక్కున్నారు. అదీ పరవా లేదు. “అబ్బే, లాభం లేదు, పాపం” అని నోరు విప్పారు. దానికి పరవా ఉంది.

“ఏం లాభం లేదు?” అని మా నాన్న గారు ఆకాశం కేసి చూస్తూ, తల గోక్కున్నారు. ...సారీ జుట్టు పీక్కున్నారు.

“ఈ జాతకుడిది మహర్జాతకమే, సందేహం లేదు. కానీ బొత్తిగా చదువు అబ్బదు. అసలు హైస్కూల్ అయినా దాటాడా అనే అనుమానం నాకు ప్రస్ఫుటంగా కలుగుతోంది.” అని ఊపిరి పీల్చుకున్నారు

అమ్మోరాజు గారు. వెనువెంటనే ఆ గదిలో అందరి ఊపిరులూ ఒక క్షణం ఆగి పోయాయి. మరో క్షణం లో అందరూ నవ్వడం మొదలు పెట్టారు. అందరూ ఎందుకు నవ్వుతున్నారా అని అమ్మోరాజు గారు ఆముదం మొహం పెట్టారు. సద్దు మణిగాక, మా నాన్న గారు "అయ్యా సిద్ధాంతి గారూ, మా వాడు రెండు వారాల క్రితం మెకానికల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పట్టా తీసుకుని, వచ్చే వారం అమెరికా వెళ్తున్నాడు. అందు వలన ఖచ్చితంగా తేలిన విషయం ఏమిటంటే మా వాడు హైస్కూల్ దాటాడు. మరి మీకు వాడి అర చేతిలో వైకుంఠం కనపడాలి కదా. సరిగ్గా చూశారా?" అని అమ్మోరాజు గారిని అడిగారు.



ఆయన వెనువెంటనే మళ్ళీ ఆకాశం కేసి చూసి "నా శాస్త్రం ఎప్పుడూ తప్పదు." అని ప్రవచించి "ఏది నాలుగో వాడూ, మళ్ళీ నీ కుడి అర చెయ్యి, ఎందుకైనా మంచిది ఎడం చెయ్యీ మళ్ళీ చూపించు" అనగానే ఎందుకైనా మంచిది అని నేను ఇతర ప్రయత్నాలు కూడా చెయ్యబోతుంటే "అదేం కుదరదు. నేను అరి కాళ్ళు చూడను" అని నన్ను వారించారు. ఆయన ఆదేశాలని అనుసరించి నా రెండు అర చేతులూ మాత్రం ఆయన చేతిలో పెట్టి దైవ ప్రార్థన మొదలుపెట్టాను.

అమ్మోరాజు గారు అన్ని రేఖలనీ పరీక్షించి "హా తెలిసెన్" అనియూ "యురేకా" అనియూ గొంతెత్తి అరిచి, మా నాన్న గారినీ, ఆ సదస్సులో ఆహుతులైన ఇతరులనీ ఉద్దేశించి "శాస్త్రం ఏం చెప్పినా నిష్కర్షగానూ, కర్కశంగానూ చెప్తుంది. కానీ చూశారూ. అందులో సారాంశాన్నే మనం తీసుకోవలె!" అనే మాయా బజార్ లో వంగర గారి డైలాగ్ ని అనుకరిస్తూ "ఈ జాతకుడు హైస్కూల్ దాటి ఉండవచ్చును. ఎన్నో డిగ్రీలూ ఉండవచ్చు. కానీ ఉండవలసిన బుద్ధీ జ్ఞానమూ ఉండవు." అనేసి "నా బస్సు టైము అయిపోయింది" అని సంచీ సద్దేసుకుని పారిపోయారు అమ్మోరాజు గారు.

కతిపయ సంవత్సరముల తరువాత ఈ విషయం విన్న క్వీన్ విక్టోరియా "ఇంత అద్భుతంగా నీ గురించి చెప్పిన అమ్మోరాజు గారి ఎక్కడ ఉన్నారు?" అని విఫల ప్రయత్నం చేసి, మొత్తానికి ఆయన ఫోటో సంపాదించి మా పూజ గదిలో పెట్టుకుంది మా క్వీన్ విక్టోరియా.

ఈ జాతకాల విషయం లో లేటెస్ట్ గా ఇటీవల హైదరాబాద్ వెళ్ళినప్పుడు ఒక కొత్త రకం ట్విస్ట్ వచ్చింది. అదేమిటంటే ఇప్పటిదాకా నా జన్మలో ఏ రకంగా "భవిష్య వాణి" చెప్పే వారు అయినా ఇంచుమించు అందరూ పురుష పుంగవులే. చాలా మంది టీవీలలో కనపడే వారే. కానీ ఒకావిడ జాతక శాస్త్రంలో డజన్ల కొద్దీ డిగ్రీలు సంపాదించుకుని జాతకం చెప్పడం "అరగంటకి అరవై డాలర్లు" లాంటి ఒక బిజినెస్ ప్రాతిపదిక మీద సమాజ సేవ చెయ్యడం నాకు అబ్బురం అనిపించింది. "సరే, ఇదేదో కూడా చూద్దాం" అని ఆవిడని కాంటాక్ట్ చెయ్యగానే ఆవిడ ఎంతో దయదలిచి, ముందుగా నా పుట్టుక వివరాలు పంపిచేటట్టు, తరువాత నాకు సమయం కేటాయించి ఎప్పుడు ఎక్కడ కలుసుకోవాలో వివరాలు వగైరాలు టక టకా జరిగాయి. ఆ నిర్ణీత సమయంలో నేను ఆవిడ ఆఫీసులో ...అవును. ఆవిడ ఇల్లు కాదు – "ఎస్ట్రోలజీ ఆఫీసు "లో అడుగుపెట్టగానే అన్ని గోడల మీదా ఆవిడ సత్కారాల ఫోటోలు చూసి అబ్బుర పడ్డాను. అమ్మోరాజు గారి టైపులో కాకుండా ఆధునిక ఏస్ట్రాలజర్స్ ...అందునా మహిళలు ఇంత లెవెల్ లో ఉన్నారా అని మహదానంద పడ్డాను.

నా దగ్గర నుంచి ముందే ఆవిడకి నా పుట్టుక వివరాలు అందాయి కాబట్టి నేను వెళ్ళగానే ఆవిడా, మరియూ ఆవిడ భర్త గారూ నా రాక కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. నన్ను చూడగానే ఆవిడ, "మీ చొక్కా బావుంది సార్" అని నన్ను పొగిడి, కుర్చీలో కూచోమని మర్యాదగా చెప్పి, అప్పటికే భర్త గారు ప్రింట్ చేసి ఇచ్చిన నా జాతకం కాగితాల కేసి ఒకసారీ, నా కళ్ళలోకి ఒకసారీ చూసి "అవి తీసేయ్యండి" అంది. "ఓహో, ఇదా సంగతీ" అనుకుని నేను నా నా కళ్ళజోడు తీసేసి ఆ అమ్మాయి కళ్ళలోకి చూసాను. ఎందుకంటే, బొట్లూ, విభూతులూ పెట్టుకునే అమ్మోరాజులనే అప్పటి వరకూ చూసాను ఇంత అందమైన అమ్మాయిలు ఈ జాతకాలు చూసే డిపార్ట్ మెంట్ లో ఉంటారని నేను ఊహించ లేదు.

"అది కాదు. అదీ" అని ఆ సుందర జాతకాంబ అనగానే నాకు చెమట్లు పట్టాయి. ఎందుకంటే సరిగ్గా అదే సమయంలో నేను నా తైవాన్ వారు కుట్టిన నా అమెరికా చొక్కా కాలర్ సవరించుకుంటున్నాను. పక్క గదిలోనే ఆవిడ భర్త ఒక కన్ను మేమున్న ఆఫీసు గది వేపూ, మరొక కన్ను తన ల్యాపు టాపు వేపూ కేంద్రీకరించి ఉన్న కారణాన్న ఇలాంటి కోరిక ఈ సుందరాంగి కోరడానికి బహుశా ఆవిడ పుట్టు మచ్చల శాస్త్రంలో ప్రవీణురాలు అయిఉంటుందని నేను అనుకుని కేవలం నా ఛాతీ మీద ఉన్న చిన్నా. పెద్దా పుట్టమచ్చలని ఆవిడకి చూపించి, జాతక రీత్యా వాటి ప్రభావాలని



నా శేష జీవితం పై... అనగా మరో పదేళ్ళు... ఎలా ఉంటుందీ అని తెలుసుకునే సదుద్దేశంతోటే కేవలం ఆవిడ కోరిక మీదనే, ఆవిడ మెచ్చుకున్న చొక్కా బొత్తాలు విప్పడం మొదలు పెట్టాను. అది చూడగానే ఆ జాతకమ్మ హాహా కారాలు చేయుట, పక్క గదిలో నుంచి పరిగెత్తుకొచ్చిన పడుచు మొగుడు కారాలు, మిరియాలు నూరుట అర క్షణం లో జరిగిపోయాయి. నేనునూ సముచితంగా



బిత్తర పోయి, నోరు మూసుకుని అప్పటి వరకూ విప్పిన రెండు బొత్తాలూ మళ్ళీ వాటి కన్నాలలోకి తోసేశాను. అప్పుడు ఆవిడ శాంతించి నా చేతి వేళ్ళకి ఉన్న రెండు ఉంగరాలనీ చూపించి "నేను తీసెయ్యమని కోరినది ఆ ఉంగరాలని ఎన్నారై గారూ" అని క్లారిఫికేషన్ ఇచ్చింది. అది విని ఆ మొగుడు గారు కూడా శాంతించి మడత పెట్టిన తన చొక్కా చేతులు మళ్ళీ యధాస్థానంలో పెట్టి, "మీకు తెలియదేమో, మా ఆవిడ రాళ్ళ స్పెషలిస్టు. మీరు పెట్టుకున్న ఉంగరాలలో ఉన్న రాళ్ళు మీ జాతకానికి పడవు, అవి తీసేసి ఆవిడ చెప్పినవి మాత్రమే ధరించండి" అనేసి డాక్టర్ ఆఫీసులో డాక్టరూ, పేషెంటూ తప్ప ఇతరులు ఉండకూడదు అనే అమెరికా సిద్ధాంతాన్ని పాటిస్తూ నిష్క్రమించాడు.



ఆ తరువాత అర గంట లోనూ నా జాతకానికి బాగా పడి, నన్ను త్రిశంకు స్వర్గం నుంచి ప్రమోషన్ తెప్పించే కొత్త ఉంగరాలకీ, ఏక ముఖి రుద్రాక్ష మాలకీ తదితర వస్తువులకీ లక్ష రూపాయలు ముడుపు చెల్లించుకున్నాను. ఇక ఆవిడ చెప్పినట్టుగా మా పక్కింటి వాడి బెడ్ రూముని ఆగ్నేయం లోంచి ఈశాన్యం లోకి మారిస్తే వాడి దుష్ట ప్రభావం మా మీద పడకుండా ఉండుట, మా బెడ్ రూము ఏకంగా, పూర్తిగా పడగొట్టేసి ఆరు నెలలు ఆరు బయట పడుకోవడం లాంటి వాస్తు దోష పరిహారాలు అమెరికాలో చేసే అవకాశం లేదు కాబట్టి, ఆవిడ సూచన ప్రకారమే పాతిక వేలు పెట్టి "స్పెషల్ డీలక్స్ వాస్తు దోష పరిహార యంత్రం" కూడా కొనుక్కుని "ఇక నా జీవితానికి ఢోకా లేదు" అని సంతోషంగా అమెరికాలో అడుగు పెట్టాను.

ఈ వివరాలన్నీ చెప్పగానే అగ్గి మీద గుగ్గిలం అయిపోయి ఆ జాతకమ్మ కి ఫోన్ చేసి "ఇదేం బాగా లేదు. అసలు జాతకమూ, వాస్తూ, రంగు రాళ్ళు, రుద్రాక్షలూ అంటూ అంత డబ్బు మా ఆయన చేత ఖర్చు పెట్టించేశారు. అసలు ఇవన్నీ ఎవరు చెప్పారు మీకూ, హన్నా" అని నిలదీసింది మా క్వీన్ విక్టోరియా. ఆ జాతకాలమ్మాయి ఏం చెప్పిందో తెలియదు కానీ మా విక్టోరియా రాణీ మొహం వెల వెల పోతూ తూలిపడబోతూ ఉంటే "ఏమయిందీ" అని నేను కంగారుగా అడిగాను. "ఆవిడదీ రాజమండ్రీట, ఆవిడ తాత గారు సోమయాజులు గారు రాసిన పుస్తకాలు చదువుకుని అన్ని జాతక శాస్త్ర రహస్యాలూ నేర్చుకుందిట." అంది మా ఆవిడ గద్గద స్వరంతో.

నేనూ, మా క్వీన్ విక్టోరియా కలిసి మెలిసి ధబీమని ఒకే సారి తూలి కింద పడడం ఇదే మొదటి సారి!!

***By: Vanguri Chitten Raju***

******

మన పండుగలు



# వసంత పంచమి



పద్మపత్ర విశాలాక్షి - ఆహ్లాద సరోవరంలో కొలువు తీరిన అందమైన తామరపువ్వుల ఆకులు ఎంతెంత పెద్దగా ఉంటాయని?
అంతంత విశాలమయిన చల్లని కన్నులతో ఈ సమస్త లోకం వైపు తన ధృక్కులు ప్రసరింపచేస్తూ...మనకి జ్ఞానదృష్టిని ప్రసాదించే చల్లని తల్లి-ఆ సరస్వతీ దేవి.

పూర్తిగా వికసించిన పద్మాలంత ప్రశాంతమయిన చిరునవ్వుతో విరాజిల్లే ఈ తల్లి, సమస్త విద్యలకి మూలరూపిణి.

జ్ఞానరూపిణి ఈ తల్లి! జ్ఞానం లేకుంటే మనిషి అభివృద్ధి జరిగేదే కాదు. మంచి, చెడుల మధ్య వ్యత్యాసాన్ని తెలిపేది - విచక్షణ నిండిన జ్ఞానమే కదా?! పాలూ, నీళ్ళూ కలిపి పెడితే నీటిని విడదీసి పాలు మాత్రమే స్వీకరిస్తుందట హంస! అలా... వ్యత్యాసం(Descrimination) తెలుసుకునే విచక్షణ(Descretion) ఉన్న హంసని తన వాహనంగా స్వీకరించి 'హంసవాహిని ' గా పూజించబడుతూ వివేచననిప్రసాదిస్తుంది!



ఈ సరస్వతీ దేవి పుట్టిన రోజే- "వసంత పంచమి"- వసంత ఋతువులో వచ్చే కొత్త చిగుర్లూ...కొంగొత్త కోయిల పాటలూ... ఎన్నో వర్ణాల శోభని సంతరించుకున్న ప్రకృతి- విశ్వానికి సంబంధించిన విశ్వరహస్యాలన్నిటినీ ఇముడ్చుకుంది. ఆ రహస్యాలు శోధించగలిగిన జ్ఞానాన్ని మానవుడికి అందించటానికే సరస్వతీ దేవి జనించిందని భావిస్తారు! ప్రకృతిలోని పంచభూతాలని పద్ధతిగా పంచేంద్రియాలతో అవగాహన చేసుకునే పరిజ్ఞానం అందించమంటూ వసంత పంచమి రోజు అమ్మవారిని ప్రార్థించటం ఆదికాలం నుంచీ సంప్రదాయంగా వస్తుంది!

వసంత పంచమి రోజు చిన్నారులకి విద్యాభ్యాసం ప్రారంభిస్తే జ్ఞానవంతులవుతారని భావిస్తారు. జ్ఞానదీపాలని వెలిగించే విద్యాసంస్థలని వసంత పంచమి రోజే ఆరంభించటం శ్రేష్ఠంగా భావిస్తారు! మదనమోహన మాలవీయ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కాశీ యూనివర్శిటీని వసంత పంచమి రోజే ఆరంభింపచేసి, ఈ సంప్రదాయానికి నాంది పలికినట్టుగా చెబుతారు.

సరస్వతీ దేవి నాలుగు చేతులూ మనస్సు, బుద్ధి, చిత్తం, అహాలని సూచిస్తాయి.
ఇక ఆ తల్లి ఒక చేతిలో పట్టుకునే పుస్తకము- చదువుని, అనంత విజ్ఞాన సారం నిండిన వేదాలని(Scriptures) చూపిస్తుంది. విజ్ఞానం తో పాటుగా సాహిత్యాది విషయాలలో పరిజ్ఞానాన్ని ప్రసాదిస్తుంది.

మరో చేతిలో పట్టుకున్నరుద్రాక్షమాల (Rosary)... మనిషి తన జ్ఞానాన్ని పెంచుకోవటానికి నిరంతరం సాధన(Practice) చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది.

ఇక, వీణ- సంగీతం లాంటి కళలకి అధిదేవత అయిన సరస్వతీ దేవి...తన చేతిలోని వీణ ద్వారా... మన జీవితంలో కళలకు ఇవ్వవలిసిన ప్రాముఖ్యతని గుర్తు చేస్తుంది! స్వరశుద్ధి, వాక్శుద్ధి మనకి కలిగిందంటే కారణం ఆ దేవి అపూర్వ ఆశీస్సుల వల్లే... అనటంలో సందేహం లేదు.



ఇలా చదువు, కళలు, విజ్ఞానం, వివేకం అన్ని జ్ఞాన సంబంధిత విషయాలకూ అధికారిణి అయినట్టి ఈ తల్లి- చైతన్య రూపిణి. సరస్వతీ నదీమతల్లిగా నిరంతరం ప్రవహిస్తూ మనిషి మొదటి పరిణామ దశలలో చైతన్యాన్ని నింపిందని పూర్వుల నమ్మకం!

కొన్ని ప్రాంతాల్లో పెద్దలు, ఆర్యుల కాలం నించీ మానవుడి అభివృద్ధి మొదలయ్యింది సరస్వతీ నది ఒడ్డునే! కనుకనే కళలకి, చదువులకి జీవం పోసి అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచిన ఆ తల్లిని సరస్వతీ దేవిగా కొలుస్తారనీ చెబుతారు! అవును మరి! నది అంటే కదలిక...కదలికలో చైతన్యముంది. జీవముంది. ఆ చైతన్యమే సరస్వతీ దేవి స్వరూపం. అందుకే నదీమ తల్లిగా అవతరించి మానవుల పరిణామక్రమానికి అవసరమయిన చైతన్యాన్ని కలిగించిందని నమ్మిక.

ఈ చైతన్యం ఎప్పుడూ మనలో నూతన ఉత్తేజాన్ని నింపుతూ, చక్కని విజ్ఞానంతో మనం ప్రకాశించాలని ఆ సరస్వతీ దేవిని వసంత పంచమి రోజు ప్రార్థిస్తూ సంప్రదాయాన్ని పాటిద్దాము!

*కూర్పు : దీప్తి పెండ్యాల -deepthinivas@gmail.com*



## Saraswati Vandanam

*"Yaa Kundendu tushaara haaradhavalaa,*
*Yaa shubhravastraavritha*
*Yaa veenavara dandamanditakara,*
*Yaa shwetha padmaasana*
*Yaa brahmaachyutha shankara*
*prabhritibhir Devaisadaa Venditha*
*Saa Maam Paatu Saraswatee*
*Bhagavatee Nihshesha jaadyaapahaa"*

*Meaning: May the Goddess Saraswati protect me. She is fair like the jasmine-colored moon, and whose pure white garland is like frosty dew drops. She is adorned in radiant white attire, on whose beautiful arm rests the veena, and whose throne is a white lotus. She is surrounded and respected by the Gods. Please remove my weariness, sluggishness and ignorance.*

TARANGiNi Telugu Patasala
in partnership with
International Telugu Badi

# తరంగిణి తెలుగు పాఠశాల

తేనెల తెలుగు భాషతో పాటుగా తెలుగు సంస్కృతి, సంప్రదాయం, సంస్కారం తరంగిణి తెలుగు చిన్నారులకు అందించాలన్న సదాశయంతో ప్రారంభమయిన తెలుగు పాఠశాల 3 సంవత్సరాలు పూర్తి చేసుకుని 4వ సంవత్సరంలోకి విజయవంతంగా అడుగిడింది. తరంగిణి సంకల్పానికి ఎంతో సహకారమిందిస్తున్న ఉపాధ్యాయుల సహాయ సహకారాలు వెలకట్టలేనివి. అలాగే, మాతృభాషపై మమకారంతో తమ చిన్నారులకు తెలుగు నేర్పించాలన్న ఆసక్తి చూపటమే కాకుండా సమయం మేరకు సాయపడుతూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ఎన్నో అభివాదాలు! ఈ సంవత్సరం తో దాదాపు 50 మంది పైచిలుకు చిన్నారులని పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులందరికీ తరంగిణి పాఠశాల ధన్యవాదాలు తెలుపుతుంది!

పాఠశాల 3సంవత్సరాలు పూర్తి చేసుకుని 4వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ చిత్రాలు...మీ కోసం...


























# TARANGiNi

## Picnic Time-2015 !

*Unlimited fun Games, Delicious Ever Crunchy munchy Food, Lovely serene Location…On Top of it all, Fun-loving Tarangini Community Crowd … Altogether made TARANGiNi's Annual Summer Picnic-2015 A Fun'tastic hit!*

***TARANGiNi's Annual Summer Picnic went simply great on***

***Sunday, August 30th, 2015 from 10:00 a.m. to 5:00 p.m.***

***@Testerman Park, Maineville, OH.***

***TARANGiNi thanks all the volunteers who lent the hands to***

***make it an enjoyable day for everyone!***




























## మహోన్నత 'మనీషి'-
## డాక్టర్ ఎ. పి. జె. అబ్దుల్ కలాం

**DR. A.P.J. ABDUL KALAM**
1931-2015



*"నేర్చుకోవటం మనలో సృజనాత్మకతని పెంచుతుంది.*
*సృజనాత్మకత ఆలోచనకి దారి తీస్తుంది.*
*ఆలోచన జ్ఞానాన్ని ఇస్తుంది.*
*జ్ఞానం మనల్ని గొప్పవారిని చేస్తుంది!"*

*---అబ్దుల్ కలాం*

చరిత్రలో ఎప్పటికీ మిగిలిపోయే మహోన్నత వ్యక్తిత్వం కల గొప్పవారిలో మొదటి వరుసలో ఉంటారు - డాక్టర్ A.P.J. ABDUL KALAAM.


*ఒక ప్రఖ్యాత శాస్త్రవేత్తగానే కాకుండా మన భారతదేశానికి ప్రథమ వ్యక్తి, రాష్ట్రపతిగా వ్యవహరించిన డాక్టర్ అబ్దుల్ కలాం దేశ, విదేశాల్లోని ఎందరో విద్యార్థులని తన ఆలోచనలతో, తన మాటలతో అద్భుతంగా ప్రభావితం చేశారు.*

